# శనార్తి తెలంగాణ

telanganarajyadhikaraparty.in

సంపుటి : 05 | సంచిక : 252 (కాంప్లిమెంటరీ కాపీ) | ఎడిటర్ : తీన్మార్ మల్లన్న | సోమవారం 26-04-2026 | పేజీలు : 3


## సుర్రుమంటున్న సూర్యుడు

**నిప్పుల కొలిమిలా తెలంగాణ**

43°C మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్

రెండు రోజులుగా వడదెబ్బతో నలుగురు మృతి

2






# పేదల రక్తం | ఏటా రూ.90 వేల కోట్లు..

# తాగుతున్నయ్..

## ఇదీ విద్యా సంస్థల దోపిడి..

- 72 శాతం సంస్థలు రాజకీయ నేతలవే..
- మళ్లీ వాళ్లే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలు..
- వీళ్లు పేదల కోసం చట్టాలు చేస్తామంటే నమ్మాలా..?
- నారాయణ, శ్రీ చైతన్యలు మరీ దారుణం
- జీహెచ్ఎంసీ పరిధిలోనే వీటికి 205 కాలేజీలా..?
- గ్రేటర్‌లోనే రూ.9,500 కోట్లు దోచుకుంటున్నరు
- మరి పేద బిడ్డల చదువులేం కావాలే
- రైట్ టు ఎడ్యుకేషన్‌ను ఎందుకు అమలుజేయ్యరు..?
- ఆర్టీఈ సెక్షన్-12 సీని ఎందుకు ఇంప్లిమెంట్ చెయ్యరు
- బీసీ, పేద బిడ్డలకు నాణ్యమైన విద్య దక్కలా.. వద్దా..?
- ఆర్టీఈ అమలైతే 11 లక్షల మందికి లబ్ది
- ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య దొరుకుతది
- రైటు టు ఎడ్యుకేషన్ మన హక్కు
- అందుకోసం విద్యాసంస్థల గల్లా పట్టండి
- నేను మీకు అండగా ఉంటా
- టీఆర్పీ చీఫ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- ఇందిరా పార్క్ వద్ద టీఆర్పీ మహాధర్నా విజయవంతం




**శనార్తి తెలంగాణ, హైదరాబాద్:** తెలంగాణలో ప్రైవేట్ విద్యా సంస్థలు పేదల రక్తం తాగుతున్నాయని, ఇలాంటి పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలంటే రాష్ట్రంలో రైట్ టు ఎడ్యుకేషన్ అమలు కావాల్సిందేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న అన్నారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఆదివారం టీఆర్పీ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యా సంస్థల అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా తల్లిదండ్రులు, ఎంబీటీ నేతలతో కలిసి మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ మహాధర్నాకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడి, రైట్ టు ఎడ్యుకేషన్ అమలు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్య పేరుతో ప్రైవేట్ విద్యా సంస్థలు ఏటా రూ.90 వేల కోట్లు దోపిడి చేస్తున్నాయని ఆరోపించారు. దోపిడికి పాల్పడుతున్న విద్యా సంస్థల్లో 72 శాతం రాజకీయ నాయకులవేనన్నారు. వాళ్లే మళ్లీ శాసన సభలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలుగా కూర్చోవడం విస్మయం కల్గిస్తోందన్నారు. ఇలాంటి వ్యాపార ధోరణి కల్గిన నాయకులు మళ్లీ పేదల కోసం చట్టాలు చేస్తామంటే నమ్మగలమా..? అని ప్రశ్నించారు. తరువాయి 2లో...



## దీదీ టైమ్ హో గయా

**బెంగాల్‌లో మాదే సర్కార్**

- పవర్‌లోకి రాగానే చొరబాటుదారులను ఏరేస్తాం
- ఉగ్రవాదులకు బిర్యానీ తినిపించిన మమత, కాంగ్రెస్
- టెర్రరిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నాం..
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

2



## మరో సక్సెస్ సాధించాం

2

- కల్పక్కంలో 500 మెగావాట్ల ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ నిర్మాణం
- ఇది శాస్త్రవేత్తలు సాధించిన గొప్ప విజయం
- పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రియాక్టర్
- పవన శక్తిలో పురోగతిని సాధించిన భారత్
- జనగణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి
- 133వ మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రధాని మోదీ


## బీఆర్ఎస్ విఫల ప్రయోగమా..?

### పేగు బంధమే మళ్లీ దిక్కైందా...?

- జాతీయ స్థాయిలో బీఆర్ఎస్‌కు కలిసి రాని పరిస్థితులు
- ఏపీ, పంజాబ్, ఒడిశా, పంజాబ్ కమిటీలు నిర్వీర్యం
- నేషనల్ ఇష్యూస్ మీద ఒక్క ప్రోగ్రామ్ చేయని కేసీఆర్
- దాదాపు అన్ని రాష్ట్రాల నుంచి బీఆర్ఎస్ బాధ్యుల జంప్
- తెలంగాణలో పవర్ పోయాక పరిస్థితులు మరీ దారుణం
- అందుకే ఉద్యమ ఆకాంక్షను మళ్లీ రగిల్చే ప్రయత్నం
- టీఆర్ఎస్ ప్లీనరీ అందులో భాగమేనంటున్న రాజకీయ విశ్లేషకులు

**శనార్తి తెలంగాణ, హైదరాబాద్ :**

తెలంగాణ ఉద్యమంతో టీఆర్ఎస్‌ది అవినాభావ సంబంధం. రాష్ట్రంతో ఆ పార్టీకున్నది పేగు బంధం. ఎవరు అవునన్నా.. కాదన్నా.. తెలంగాణతో టీఆర్ఎస్‌కున్న బాండింగ్ అలాంటిది. అందుకే ఉమ్మడి రాష్ట్రంలో బలమైన చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి రాజకీయాలను కూడా తట్టుకొని టీఆర్ఎస్ నిలవగల్గింది. తెలంగాణలో తన రాజకీయ అస్థిత్వాన్ని కాపాడుకుంది. అయితే ఇంతటి బలమైన టీఆర్ఎస్ విషయంలో ఆ పార్టీ అధినాయకత్వం తప్పడుగు వేసిందా..?. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి పప్పులో కాలేసిందా..? ఇప్పుడు మళ్లీ ఆ విషయాన్ని తెలుసుకొనే తన రాజకీయాలను తెలంగాణకే పరిమితం చేయాలని చూస్తోందా..? జాతీయ స్థాయి రాజకీయాలు మనతో కావనే.. తాజాగా ఉద్యమ ఆకాంక్షను రగిల్చే పని పెట్టుకుందా..? అంటే కాస్తా క్షుణంగా పరిశీలిస్తే ఇవే విషయాలు బోధన పడుతున్నాయి. కేసీఆర్ రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 05 అక్టోబర్ 2022న టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. భారత రాష్ట్ర సమితి ద్వారా జాతీయ స్థాయిలో రాజకీయాలు చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వామ మహారాష్ట్ర, పంజాబ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పార్టీ విస్తరణకు ప్రయత్నాలను ప్రారంభించారు. మహారాష్ట్ర నాందేడ్‌లో ఓ చిన్నపాటి బహిరంగ సభను కూడా పెట్టారు. ఆ తర్వాత భారీ కాన్వాయితో తరువాయి 2లో...



## రేవంత్‌ను ప్రజలు దేకట్లే..

- ఆయన్ను చూస్తేనే మొఖం తిప్పుకుంటుర్రు
- యాంకర్లూ రేవంత్‌ను గుర్తు పట్టట్లే
- కాంగ్రెస్‌లో కమల్‌ను మించిన నటులు
- అన్నో ఇన్నో తప్పులు చేసి ఉంటం
- అందుకే ప్రజలు అధికారం ఇయ్యలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

## పెళ్లి పేరుతో మోసం

**రూ.9.35 కోట్ల చీటింగ్**

**బిగ్‌బాస్ ఫేమ్ అషు రెడ్డిపై కేసు**

- 5 కిలోల బంగారం, నగదు, ఫ్లాట్లు స్వాహా..!
- అషురెడ్డిపై బాధితుడి తండ్రి ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు
- నాకు ఎలాంటి పాపం తెలియదు
- కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- నటి అషురెడ్డి స్పందన



2

## తెలంగాణలో జనగణన షురూ

- ఆన్‌లైన్‌లో గవర్నర్ శివప్రతాప్ స్వీయ గణన
- ప్రజలంతా వివరాలను నమోదు చేసుకోవాలి
- జనాభా లెక్కల్లో ప్రతి కుటుంబ భాగస్వామ్యం కీలకం
- తెలంగాణను తొలి స్థానంలో నిలపాపాలంటూ పిలుపు




**శనార్తి తెలంగాణ, హైదరాబాద్ :**

తెలంగాణలో ఆదివారం నుంచి జనగణన షురూ అయింది. ఆదివారం ఉదయం లోక్‌భవన్‌లో జనగణన స్వీయ నమోదును రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అధికారికంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో గవర్నర్ తన వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం గవర్నర్ శుక్లా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా.. జనగణనలో స్వీయ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జనాభా గణన అనేది ఒక కీలకమైన జాతీయ కార్యక్రమని అన్నారు. 'సుపరిపాలన, వనరుల సమాన పంపిణీకి జనగణన పునాది వంటిది. తద్వారా అభివృద్ధి ఫలాలను సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా ఇది ఉపయోగపడుతుంది. విద్య, ఆరోగ్యం, ఉపాధి, గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన విధానాలను రూపొందించడంలో జనాభా గణన జనగణన పాత్ర కీలకం. తరువాయి 2లో...

# పేదల రక్తం తాగుతున్నయ్..



మొదటిపేజీ తరువాయి...

ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అయితే పరిస్థితులు మరి దారుణంగా ఉన్నాయన్నారు. సిటీ లిమిట్స్‌లో ఒక్క నారాయణ, శ్రీ చైతన్యలకే 205 కాలేజీలుండడమేందన్నారు. ఈ కళాశాలల ద్వారా ఈ రెండు విద్యా సంస్థలే ఒక ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ నుంచే సుమారు రూ. 9,500 కోట్ల దోపిడి చేస్తున్నాయన్నారు. తెలంగాణలో ఇంతలా విస్తరించిన నారాయణ, శ్రీచైతన్య కళాశాలలు దక్షిణాదిలోని తమిళనాడు రాష్ట్రానికి ఎందుకు పోవడం లేదని ప్రశ్నించారు. ఇక్కడ ప్రజా సేవ చేస్తున్నట్లు కలరింగ్ ఇస్తున్న సదరు కాలేజీలు తమిళనాడులో ఎందుకు నడపడం లేదని నిలదీశారు. తమిళనాడులో గోవిందరాజు అనే జడ్జ్ కట్టే పట్టుకొని ఉన్నారని, అక్కడ ఆయన రైట్ టు ఎడ్యుకేషన్‌ను పక్కాగా ఇంప్లిమెంట్ చేయిస్తున్నారన్నారు. అందుకే ఆ రాష్ట్రానికి వెళ్లేందుకు ప్రముఖ ప్రైవేట్ విద్యా సంస్థలు జంకుతున్నాయన్నారు. తమిళనాడులో విద్యను వ్యాపారం చేస్తే తొక్కి నారా తీస్తారని, మరి తెలంగాణలో అలాంటి పరిస్థితులు ఎందుకు లేవని ప్రశ్నించారు. అక్కడ పేదలు, బీసీలకు న్యాయం జరుగుతున్నప్పుడు ఇక్కడి సర్కార్ పేద ప్రజలకు ఎందుకు న్యాయం చేయలేకపోతుందో చెప్పాలన్నారు. తమిళనాడు ప్రభుత్వం విద్యను వ్యాపారం చేసే దొంగలకు నో ఏంట్రి బోర్డు పెట్టినప్పుడు ఇక్కడ మన సర్కార్ ఆ పనిని మరెందుకు చేయలేకపోతుందన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య అందినప్పుడే దేశ పురోగతి సాధ్యమవుతుందన్నారు. రైటు టూ ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థల్లో పేదలకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 12 సీ ఇదే చెబుతుందని గుర్తు చేశారు. మరి ఈ విషయాలను ప్రభుత్వం ఎందుకు ప్రజలకు చెప్పడం లేదన్నారు. అటు విద్యాసంస్థలూ వాస్తవిక విషయాలను ఎందుకు పిల్లల తల్లిదండ్రులకు చెప్పరని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వాల మీద నమ్మకం లేదని, విద్యా సంస్థలకు ఆర్టీఈని ఇంప్లిమెంట్ చేయాలనే సోయి అసలే లేదన్నారు. అందుకే మన హక్కుల కోసం మనమే పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు. పిల్లలకు ఉచిత విద్య కావాలా..? వద్దా..? అనేది తల్లిదండ్రులే తెల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో బడా బడా నేతలందరికీ కాలేజీలున్నాయన్న మల్లన్న, ఫాతిమా ఓవైసీ కాలేజీస్, ఓవైసీ స్కూల్ ఆఫ్ నర్సింగ్, డెక్కన్ స్కూల్ ఆఫ్ ఫార్మాసీ, ఎంఎల్ఆర్టీ, కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్‌లు, అనురాగ్ వంటి విద్యా సంస్థలు ఎవరి చేతుల్లో ఉన్నాయో అందరికీ తెలుసన్నారు. ఈ విద్యా సంస్థలు నడుపుతుంది ఎవరో కాదని, వీళ్లంతా తన సహచర ప్రజా ప్రతినిధులేనన్నారు. తనతో పాటే అసెంబ్లీలో కూర్చుంటారన్నారు. రైట్ టు ఎడ్యుకేషన్ గురించి తాను అనేకసార్లు మండలిలో ప్రస్తావించానన్నారు.

తాను పేద పిల్లలకు మంచి విద్య అందాలనే దృఢ సంకల్పంతో పోరాటం చేస్తున్నానని, కానీ, ఆ దొంగల ముఠా మాత్రం విద్యాను వ్యాపారం చేయాలని చూస్తోందని విమర్శించారు. తెలంగాణలో మీడియా కువ్వార్కంతో పని చేస్తోందని, ప్రధాన మీడియా సంస్థలు, పేపర్లు బడా విద్యా సంస్థల కొమ్ముకాస్తున్నాయని ఆరోపించారు. ఆమె ఎవరో నిన్న, మొన్న మరుమన్న తల్లి పార్టీ పెట్టుకుంటే కాళ్ల మెట్టెల దగ్గర నుంచి నెత్తిల కొప్పుదాకా మన మీడియా కవరేజ్ చేసిందని, మరి ఇందిరా పార్క్ వద్ద తమ హక్కుల కోసం వేలాది మంది పేద తల్లిదండ్రులు, విద్యార్థులు వచ్చి ధర్నా చేస్తుంటే మీడియాకు ఎందుకు కనిపించడం లేదన్నారు. పేదలు వాళ్ల హక్కుల కోసం మహాధర్నా చేస్తుంటే కవరేజ్ ఉండదా అని నిలదీశారు. ఈ సందర్భంగా టీవీ9, ఇతర మీడియా సంస్థలు అడుగుతున్నానని, మెరుగైన సమాజం అంటే ఇదేనా..? సమాధానం చెబితే బాగుంటుందన్నారు. ఈ మీడియా, పేపర్లు మనవి కావన్నారు. ఆ మీడియా సంస్థల్లో మన వార్తలు వచ్చే పరిస్థితులు లేవన్నారు. మీడియాకు రైట్ టు ఎడ్యుకేషన్ ఇప్లిమెంట్ అవడం ఇష్టం లేదన్నారు. మన వార్తలు కవర్ చేస్తే వాటికి శ్రీ చైతన్య, నారాయణ వంటి విద్యా సంస్థల నుంచి యాడ్స్ అసలే రావన్నారు.

ప్రధాన మీడియా మన బాధలు పట్టించుకున్నా.. పట్టించుకోకపోయినా మన చేతిలో సోషల్ మీడియా అనే ఆయుధం ఉందని, అదే మన వెపన్ కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైట్ టు ఎడ్యుకేషన్ ఇంప్లిమెంట్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అది ఇంప్లిమెంట్ అయితే ఒకే ఒక్క దెబ్బకు 11 లక్షల 88 వేల మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య దొరుకుతుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం, సదరు ప్రైవేట్ విద్యా సంస్థల మెడలు వంచేందుకు మనందరం సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు. మహాధర్నా కార్యక్రమంలో టీఆర్పీ రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, ఎంబీటీ నేతలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దీదీ టైమ్ హో గయా

శనార్తి తెలంగాణ, నేషనల్ డెస్క్ : పశ్చిమ బెంగాల్‌లో దీదీ టైమ్ అయిపోయిందని, ఆ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఆదివారం బెంగాల్‌లో ఆయన బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మమత బెనర్జీ, తృణమూల్ కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మమత, కాంగ్రెస్ పార్టీలు చొరబాట్లకు రెడ్ కార్పెట్ పరిచారన్నారు. టీఎంసీ పరిపాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. తొలిదశ ఎన్నికల్లో బీజేపీకి భారీ ఓట్లు పడ్డాయన్నారు. రెండో దశలోనూ తమ పార్టీ సత్తా చాటడం ఖాయమన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే నెల 4వ తేదీన బెంగాల్ భారతీయ జనతా పార్టీ కొలువుదీరడం తథ్యమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పశ్చిమ బెంగాల్‌లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో చొరబాట్లను ఎట్టి పరిస్థితుల్లో ఊపెక్షించబోమన్నారు. చొరబాట్లను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఇందుకోసం బీజేపీ ప్రభుత్వం తరపున కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మమత పరిపాలనలో బెంగాల్ ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా అవినీతిమయంగా మారిపోయిందన్నారు. బీజేపీ సర్కార్ టీఎంసీ నేతలను అవినీతి వ్యవహారాలన్నింటిని వెలికితీస్తుందన్నారు. వెస్ట్ బెంగాల్‌ను అవినీతిరహిత రాష్ట్రంగా మార్చి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు వివరించారు.

## తెలంగాణలో జనగణన షురూ

మొదటిపేజీ తరువాయి...

నేను స్వయంగా స్వయం గణన ప్రక్రియను పూర్తి చేశాను.. మీరు కూడా పూర్తి చేయండి.' అంటూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇదే మొదటి జనాభా గణన కావడం వల్ల ఇది ప్రత్యేకంగా ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి, పురోగతికి కచ్చితమైన సమాచార సేకరణ చాలా కీలకమని గవర్నర్ చెప్పారు. స్వీయ జనగణలో దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెన్సస్ డైరెక్టర్ భారతీ హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, గవర్నర్ సంయుక్త కార్యదర్శి కే.శశికిరణాచారి తదితరులు పాల్గొన్నారు. కాగా, రాష్ట్రంలో స్వీయ గణన దశ నేటి నుంచి వచ్చే నెల 10 వరకు నిర్వహిస్తారు. తరువాత మే 11 నుంచి జూన్ 9 వరకు గృహ జాబితా కార్యకలాపాలు నిర్వహిస్తారు.

## 15 రోజులే గడువు

- విడి నూనె అమ్మకాలపై నిషేధం
- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దు
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- లైసెన్సులు రద్దు చేసేందుకు వెనుకాడబోం
- సౌత్ జోన్ డీసీపీ గైక్వాడ్ వార్నింగ్
- భాగ్యనగరంలో కల్తీ నూనె కలకలం

శనార్తి తెలంగాణ, హైదరాబాద్ : హైదరాబాద్‌లో గత కొంత కాలంగా కొందరు దుర్మార్గులు కల్తీ నూనెల తయారీ, విక్రయాలను విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. దీంతో తక్కువ ధరకు కల్తీ నూనెను వినియోగిస్తున్న ప్రజలు అనారోగ్యం పాలై దవాఖానల్లో చేరుతున్నారు. తాజాగా కల్తీ నూనె విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ఫుడ్ సేఫ్టీ బృందంతో పాటు, పోలీసులు సైతం రంగంలోకి దిగారు. దీనిలో భాగంగా బేగంబజార్‌లో నూనె వ్యాపారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో సౌత్ జోన్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో విడి నూనె విక్రయాలపై పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తున్నామని, ప్రతి నూనె ప్యాకెట్‌కు తప్పనిసరిగా కంపెనీ సీల్ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం నిల్వ ఉన్న విడి నూనెను విక్రయించుకోవడానికి వ్యాపారులకు 15 రోజుల గడువు ఇస్తున్నామని, ఆ తర్వాత నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే నూనె రిఫైనరీలు, నిల్వ కేంద్రాల్లో కచ్చితమైన పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమడితే.. ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా విడి నూనె విక్రయించినా లేదా కల్తీకి పాల్పడినా వారి వ్యాపార లైసెన్సులను రద్దు చేయడమే కాకుండా, భారీ జరిమానా, జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు. ప్రజలు కూడా నూనె కొనుగోలు చేసే సమయంలో ప్యాకెట్ సీల్, నాణ్యత పత్రాలను తనిఖీ చేసుకోవాలని డీసీపీ సూచించారు. కల్తీ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.





## విమానంలో మంటలు

- ఆరుగురు ప్రయాణికులకు గాయాలు
- టేకాఫ్ సమయంలో ఇంజిన్‌లో తలెత్తిన లోపం
- ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఘటన
- విమానంలో 232 మంది ప్రయాణికులు
- ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్న అధికారులు

శనార్తి తెలంగాణ, ఢిల్లీ : టేకాఫ్ అవుతుండగా విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తడంతో మంటలు చెలరేగిన ఘటన ఆదివారం తెల్లవారుజామున ఢిల్లీ ఎయిర్‌పోర్టులో చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి స్విస్ విమానం స్విట్జర్‌ల్యాండ్‌లోని జ్యూరిచ్‌కు బయలుదేరేందుకు సిద్ధమైంది. అయితే టేకాఫ్ అవుతున్న సమయంలో విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన సిబ్బంది వెంటనే విమానాన్ని నిలిపివేసి ప్రయాణికులను కిందకు దించేశారు. అత్యవసర సాధనాలను ఉపయోగించి ప్రయాణికులను కిందకు దించుతున్న సమయంలో ఆరుగురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. ఘటన సమయంలో విమానంలో సిబ్బంది సహా 232 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. విమానం ఆగిపోవడంతో ప్రయాణికులకు వసతి ఏర్పాట్లు చేయడంతో పాటు మరో విమానంలో వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

## సుర్రుమంటున్న సూర్యుడు

- నిప్పుల కొలిమిలా తెలంగాణ
- మూడు రోజుల్లో ముదరనున్న ఎండలు
- 43°C మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్
- రెండు రోజులుగా వడదెబ్బతో నలుగురు మృతి
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎండలో ఎక్కువగా బయటికి రావొద్దు
- వాతావరణ శాఖ అధికారుల వార్నింగ్

శనార్తి తెలంగాణ, హైదరాబాద్ : తెలంగాణలో భానుడి భగభగలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ఓ వైపు ఎండలు.. మరో వైపు వడగాలులతో ప్రజలు అల్లాడిపోతున్నారు, సాధారణం కంటే 3–5 డిగ్రీల అదనపు వేడి నమోదవుతోంది. హైదరాబాద్, ఆదిలాబాద్, భద్రాచలం వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40°C దాటి నిప్పుల కొలిమిలా మారుతున్నాయి. మధ్యాహ్న సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. రానున్న మూడు రోజులు ఏప్రిల్ 27 నుంచి 29 వరకు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరగనున్నట్టు వాతావరణశాఖ నిపుణులు హెచ్చరించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ నిప్పుల కొలిమిగా మారనుందని తెలిపారు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత గరిష్టంగా ఉండనుంది. ఇక్కడ ఉష్ణోగ్రతలు ఏకంగా 43°C మార్కును తాకే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే.. గత రెండు రోజుల్లో వడదెబ్బ తగిలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. హనుమకొండ జిల్లాకు చెందిన సాదుల నరహరి (58), వరంగల్‌కు చెందిన ఎండీ యాకూబ్ (63), మంచిర్యాల జిల్లా వాసి కొట్రంగి జయరాం (40), సూర్యాపేట జిల్లాకు చెందిన మామిడి నరసింహ (51) వడదెబ్బతో మరణించారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారుల రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశాయి. ఎండల తీవ్రత అధికమవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు ఎండలో బయటికి రావద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చినా వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


## ప్రాణత్యాగంతోనే తెలంగాణ

- కేసీఆర్ లేకుంటే వచ్చేదా..?
- రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పాత్ర కీలకం
- నిత్యం ప్రజల తరపున కొట్లాడుతాం: ఎమ్మెల్యే హరీష్ రావు
- పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపు

శనార్తి తెలంగాణ, హైదరాబాద్ : కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యేది కాదని, తెలంగాణ ఉద్యమం కేసీఆర్ ప్రాణ త్యాగంతోనే ఫలించిందని బీఆర్ఎస్ నేత హరీష్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. ఆదివారం కొండాపాక మండలం దుద్దెడ గ్రామంలోని చౌడాలమ్మ దేవాలయ వార్షికోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ మైలురాయిని చేరుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రజలకు, పార్టీ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు కోట్ల ప్రజలను ఏకం చేసి, అసాధ్యమనుకున్న తెలంగాణను సుసాధ్యం చేసిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. 2009లో కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిందని అన్నారు. కేసీఆర్ నిరాహార దీక్ష, ఉద్యమ పంథా వల్లే కేంద్రంపై ఒత్తిడి పెరిగి ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని, కేసీఆర్ అంటేనే తెలంగాణ ఉద్యమం అని అన్నారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణ దశాబ్దాల కల సాకారమైందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత కేసీఆర్ అని కొనియాడారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తోందని, తెలంగాణను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం జరగబోయే పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హరీష్ రావు పిలుపునిచ్చారు.

## అనర్హులుగా ప్రకటించండి

- బీజేపీలో ఆప్ ఎంపీల చేరిక చట్టానికి పూర్తి విరుద్ధం
- ఏడుగురు ఎంపీలు గెలిచింది ఆప్ నుంచే..
- ఇప్పుడు వారే బీజేపీలో చేరారు
- ఇది అప్రజాస్వామిక విధానం
- వెంటనే వారి సభ్యత్వాలు రద్దు చేయాలే
- రాజ్యసభ ఛైర్మన్‌కు ఆప్ ఎంపీ సంజయ్ రిక్వెస్ట్



శనార్తి తెలంగాణ, నేషనల్ డెస్క్: ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు బీజేపీలో చేరడం పూర్తిగా అనైతికమని, ఇది పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి విరుద్ధమని, అందుకే వారిని తక్షణ అనర్హులుగా ప్రకటించాలని రాజ్యసభ ఛైర్మన్‌కు ఆప్ ఎంపీ సంజయ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఛైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. తన ఫిర్యాదును విచారణగా స్వీకరించి తక్షణం సదరు సభ్యులకు సభా హక్కుల నోటీసులు జారీ చేయాలని సంజయ్ కోరారు. ఢిల్లీ, పంజాబ్ ప్రజలు ఎంతో నమ్మకంతో ఆప్ ఎంపీలకు ఓట్లేశారన్నారు. కానీ, ప్రజల నమ్మకాన్ని ఆ ఏడుగురు రాజ్యసభ ఎంపీలు వమ్ము చేశారన్నారు. ఆ ఎంపీల తీరు పూర్తిగా అప్రజాస్వామిక వ్యవహారంగా అభివర్ణించిన సంజయ్, వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా దేశ ప్రజలకు మంచి సందేశాన్ని పంపినట్లవుతుందన్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ పార్టీ ఫిరాయింపుల గురించి స్పష్టమైన విధి, విధానాలను తెలియజేసిందని, ఆ నిబంధనల మేరకే రాజ్యసభ ఛైర్మన్ సంబంధిత పార్లమెంట్ సభ్యులపై చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.


## బీఆర్ఎస్ విఫల ప్రయోగమా..?

మొదటిపేజీ తరువాయి...

మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో కూడా కేసీఆర్ పర్యటించారు. అప్పట్లో ఈ విషయంలో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కేసీఆర్‌పై ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. ఇక పంజాబ్ విషయానికి వస్తే ఆ రాష్ట్రంలోనూ బీఆర్ఎస్ వరుసగా రైతు సమావేశాలు నిర్వహించింది. అక్కడి అన్నదాతలకు కేసీఆర్ పెద్ద ఎత్తున చెక్కుల పంపిణి చేశారు. దేశంలోని ప్రముఖ పత్రికలకు వీటికి సంబంధించి యాడ్స్ కూడా ఇచ్చారు. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి 2023 జనవరి 3న తోట చంద్రశేఖర్‌ను రాష్ట్ర ఇంచార్జ్‌గా నియమించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పార్టీని విస్తరించేందుకు తోట కూడా ఓ బిల్డింగ్‌ను అద్దెకు తీసుకున్నారు. అటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోనూ కేసీఆర్ ఆ రాష్ట్రంలోని కీలక నాయకులకు పార్టీ బాధ్యతలు అప్పగించారు. అయితే జాతీయ స్థాయిలో ఇలా పలు రాష్ట్రాలకు ఇంచార్జ్‌లను నియమించడంతో బీఆర్ఎస్ కార్యకలాపాలు కూడా నేషనల్ లెవెల్‌లో గట్టిగానే ఉంటాయని పలువురు భావించారు. జాతీయ స్థాయి అంశాలు, సమస్యల గురించి బీఆర్ఎస్ తరపున ఉద్యమాలు, పోరాటాలు జరుగుతాయని భావించారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించినప్పుడు అందరూ దాదాపు నవ్వుకున్నారు. తెలంగాణ వచ్చేది కాదు..పోయేది కాదనే విమర్శలు వినిపించాయి. కానీ, సుదీర్ఘ పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధన సాకారమైంది. అలాగే బీఆర్ఎస్ విషయంలో కేసీఆర్ పట్టుదల పని చేసి జాతీయ స్థాయిలో పార్టీకి మంచి గుర్తింపు తెస్తారని అందరూ ఎక్స్‌పెక్ట్ చేశారు. అయితే ఇక్కడే కేసీఆర్ కాస్తా తప్పడుగు వేసినట్లు పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీఆర్ఎస్‌కు తెలంగాణతో పేగు బంధముంది. అయితే జాతీయ స్థాయిలో బీఆర్ఎస్‌కు ఆ స్థాయి సైద్ధాంతిక పరమైన ఆలోచన విధానాన్ని కూర్చడంలో కేసీఆర్ కాస్తా ఇబ్బంది పడ్డారనే అభిప్రాయాలున్నాయి. వాస్తవానికి దేశంలో ఎన్నో బలీయమైన ప్రాంతీయ పార్టీలున్నాయి. కానీ, అవేవీ జాతీయ స్థాయిలో బలమైన రాజకీయ శక్తులుగా ఎదగలేకపోయాయి. ఇందుకు ప్రధాన కారణం ఆయా పార్టీలకున్న ప్రాంతీయ ముద్రలేననే విశ్లేషకులు చెబుతుంటారు. ఇక టీఆర్ఎస్ విషయానికొస్తే గులాబీ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా ముద్ర ఉంది. టీఆర్ఎస్‌కు తెలంగాణతో వీడదీయరాని పేగు బంధముంది. అందుకే ఇలాంటి పార్టీ నేషనల్ లెవెల్‌లో వండర్స్ క్రియేట్ చేస్తుందనేదే కాస్తా అతిశయోక్తిగానే మారినట్లైంది. అందుకే కేసీఆర్ ఇప్పుడు వాస్తవిక విషయాన్ని గ్రహించే మళ్లీ బీఆర్ఎస్‌ను మెల్లిగా తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను తట్టి లేపడం ద్వారా మళ్లీ పాత టీఆర్ఎస్‌కు ఊపిరి పోయాలని భావిస్తున్నట్లు అనిపిస్తోంది. అందులో భాగమే ఇవాళ్టి బీఆర్ఎస్ ప్లీనరీ అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మరో సక్సెస్ సాధించాం

శనార్తి తెలంగాణ, నేషనల్ డెస్క్: అణుశక్తి రంగంలో భారత్ మరో కీలక విజయాన్ని సాధించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. తమిళనాడులోని కల్పక్కంలో 500 మెగావాట్ల ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ విజయవంతంగా కీలక దశకు చేరుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. ఇది మన దేశ శాస్త్రవేత్తలు సాధించిన అద్భుత విజయంగా మోదీ అభివర్ణించారు. మన్ కీ బాత్ 133వ కార్యక్రమంలో భాగంగా మోదీ ఆదివారం దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కల్పక్కం రియాక్టర్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించినట్లు వివరించారు. దేశీయ అణుశక్తి స్వావలంబనలో ఇదొక కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. మరోవైపు పవన శక్తి రంగంలోనూ ఇండియా ఉత్తమ ఫలితాలను సాధిస్తుండడం చాలా గొప్ప విషయమన్నారు. పునరుత్పాదక ఇంధన విస్తరణ దేశానికి ఎంతో అవసరమన్నారు. అణు, పవన్ ఇంధన వనరుల ద్వారా భారత్ భవిష్యత్ అవసరాలు తీరనున్నట్లు తెలిపారు. ఆ దిశగా మన దేశ శాస్త్రవేత్తలు చేస్తున్న కృషి మరవలేనిదన్నారు. దేశ వ్యాప్తంగా జనగణనను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. జనగణనలో ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొని తమ వ్యక్తిగత సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వాల వద్ద కచ్చితమైన డేటా ఉంటేనే సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఆస్కారముంటుందన్నారు. అందువల్ల దేశ ప్రజలందరూ జనగణన చేసే ఎన్యూమరేటర్లకు సహకరించాలన్నారు.



## పెళ్లి పేరుతో మోసం

శనార్తి తెలంగాణ, హైదరాబాద్ : బిగ్‌బాస్‌తో పాపులర్ అయిన నటి అషురెడ్డిపై హైదరాబాద్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి రూ.9.35 కోట్లు కాజేసిందని లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వై.వి.ధర్మేంద్ర తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిటిషన్ దారులు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. షేక్‌పేట్‌కు చెందిన ధర్మేంద్ర 2018లో భారత్‌కు వచ్చినప్పుడు అషురెడ్డి (వెంకట అశ్వినిరెడ్డి) పరిచయమైంది. తాను అమెరికాలో చదువుకుని, సినిమా అవకాశాల కోసం హైదరాబాద్ వచ్చింది. కొద్దిరోజుల్లోనే ప్రేమ పేరుతో దగ్గరై.. పెళ్లి చేసుకుంటానని నమ్మించింది. ఆ తర్వాత ఆర్థిక అవసరాల పేరుతో ధర్మేంద్ర నుంచి నగదు, బంగారం, ఆస్తులు కొనుగోలు చేయించుకుని తన పేరు మీదే రిజిస్టర్ చేయించుకుందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. '2025 వరకు నా కుమారుడి నుంచి అషురెడ్డి రూ.9.35 కోట్ల నగదు, సుమారు 5 కిలోల బంగారం, ఫ్లాట్లు, వాహనాలు కొనుగోలు చేయించుకుంది. ఆమె సోదరి కూడా అదనంగా రూ.50 లక్షలు తీసుకుంది' అని ధర్మేంద్ర తండ్రి ఫిర్యాదులో వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు అషురెడ్డి, ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలావుంటే.. తనపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అషు రెడ్డి పేర్కొంది. కావాలనే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తనకు ఎలాంటి పాపం తెలియదని చెప్పుకొచ్చింది. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు చేపడుతామని, దోషులకు శిక్షపడేలా చేస్తానని అషురెడ్డి తెలిపింది. ఈ వివాదంపై చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేసింది.

## రేవంత్‌ను ప్రజలు దేకట్లే..

శనార్తి తెలంగాణ, హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డిపై బీఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అధికారం చేపట్టి రెండున్నరేళ్లు గడిచాయని.. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను రేవంత్ నెరవేర్చలేదని మండిపడ్డారు. గ్యారెంటీల పేరుతో రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేశారని అన్నారు. తెలంగాణ భవన్ వద్ద కేటీఆర్ సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించిన కేటీఆర్ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాదరణ కరువైందని.. యాంకర్లు, యాక్టర్లు సైతం రేవంత్ రెడ్డిని గుర్తు పట్టడం లేదని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కమల్ హాసన్‌ని మించిన నటులు ఉన్నారని అన్నారు. భారతదేశంలో ఏ పార్టీకి లేని విశిష్టత బీఆర్ఎస్‌కు ఉందన్నారు. గత ప్రభుత్వంలో తాము అన్నో ఇన్నో తప్పులు చేసి ఉంటామని, అందుకే ప్రజలు అధికారం ఇవ్వలేదన్నారు. కానీ, తప్పులను సరిదిద్దుకునేందుకు తెలంగాణ ప్రజలు ఈసారి బీఆర్ఎస్ పార్టీకి అవకాశమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే శాసనసభ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కాదని.. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. అలాగే, సోమవారం జరగబోయే పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, పట్టణం, నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఎండల తీవ్రత దృశ్య ప్లీనరీని కేవలం రాష్ట్ర కార్యవర్గానికే పరిమితం చేశామని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర స్థాయి సమావేశం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు.


ఫీజుల దోపిడి అరికట్టాలి
2009 విద్యా హక్కు చట్టం మా హక్కు దీన్ని అమలు చేయాల్సిందే






2009 విద్యా హక్కు
చట్టం మా హక్కు
దీన్ని అమలు చేయాల్సిందే






ఫీజుల దోపిడి నశించాలి
విద్యా హక్కు అమలు కావాలి








2009 విద్యా హక్కు
చట్టం మా హక్కు
దీన్ని అమలు చేయాల్సిందే















